ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

జాతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 27.01.2025 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. 2025-26 ఆర్థిక సంవత్సరానికి కేంద్ర బడ్జెట్‌ను ఫిబ్రవరి 1వ తేదీన ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్ కు సమర్పిస్తారు.
2. భువనేశ్వర్‌లోని జనతా మైదాన్‌లో 'ఉత్కర్ష్ ఒడిశా : మేక్ ఇన్ ఒడిషా' సదస్సును ప్రధానమంత్రి నరేంద్రమోదీ రేపు ప్రారంభిస్తారు.
3. కేంద్ర సమాచార, ప్రసారాల శాఖ మంత్రి అశ్వనీ వైష్ణవ్, కేంద్ర సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ఈరోజు న్యూఢిల్లీలో వేవ్స్ బజార్, వాహ్ ఉస్తాద్ పోటీలను ప్రారంభించారు.
4. ప్రయాగ్‌రాజ్‌లోని మహా కుంభ్ - త్రివేణి సంగమంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈరోజు పవిత్ర స్నానం ఆచరించారు.

-----------

## PRE-BUDGET EXPECTATION- AGRI EXPERT

2025-26 ఆర్థిక సంవత్సరానికి కేంద్ర బడ్జెట్‌ను వచ్చే నెల 1వ తేదీన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్ కు సమర్పిస్తారు. రాబోయే బడ్జెట్ - ప్రభుత్వ ఆర్థిక ప్రాధాన్యతలను, దేశీయ, ప్రపంచ సవాళ్లను ఎదుర్కోవటానికి ఆర్థిక వ్యూహాలను అంచనా వేస్తుంది. నిపుణులు, ప్రజలు ఈసారి దేశంలో పటిష్టమైన మౌలిక సదుపాయాలను పెంపొందించడం ద్వారా అభివృద్ధి, ఉద్యోగాల కల్పనపై ప్రభుత్వం దృష్టి సారిస్తుందని భావిస్తున్నారు. కేంద్ర బడ్జెట్ సమర్పణకు ముందు నిపుణుల, ప్రజల అభిప్రాయాలను

సేకరించడం కోసం ఆకాశవాణి వార్తా విభాగం ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందిస్తోంది. భారత వ్యవసాయ పరిశోధనా సంస్థ మాజీ ప్రధాన శాస్త్రవేత్త డా. జెపిఎస్ దాబాస్ ఆకాశవాణి న్యూస్‌తో మాట్లాడుతూ - రైతులు మంచి పంటలు పండించేలా ప్రభుత్వం సహకరించాలని అన్నారు. రైతులకు నాణ్యమైన పంట విత్తనాలు, ఎరువులు, తదితర సౌకర్యాలు కల్పించాలని సూచించారు. అన్ని వ్యవసాయ పరికరాలపై జీఎస్టీ పన్ను తగ్గించాలని కూడా డాక్టర్ దాబాస్ కోరారు.

**NSD**

## PM-ODISHA CONCLAVE

భువనేశ్వర్‌లోని జనతా మైదాన్‌లో 'ఉత్కర్ష్ ఒడిశా : మేక్ ఇన్ ఒడిషా' సదస్సును ప్రధానమంత్రి నరేంద్రమోదీ రేపు ప్రారంభిస్తారు. రెండు రోజుల పాటు జరిగే ఈ సమ్మేళనానికి 20 దేశాలకు చెందిన 7 వేల 500 మంది ప్రతినిధులు హాజరవుతారు. ఈ సమ్మేళనం - చారిత్రాత్మకమైనది, శక్తివంతమైన ఆర్థిక వ్యవస్థకు పునాది వేస్తుందని భావిస్తున్నారు. ఈ సదస్సు రైతులు, కార్మికులకు విస్తృత అవకాశాలను కల్పిస్తుంది. 3 లక్షల 50 వేల మందికి ఉపాధి కల్పించే అవకాశం ఉన్న ఈ సదస్సులో 100కు పైగా అవగాహన ఒప్పందాలు కుదరనున్నాయి.

**NSD**

### BANDI

కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ప్రధానమంత్రి ఆవాస్ యోజన, గరీబ్ కళ్యాణ్ యోజన వంటి సంక్షేమ పథకాల పేర్లను రాష్ట్ర ప్రభుత్వం మారిస్తే కేంద్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని హోం వ్యవహారాల శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. అలా మార్చిన పక్షంలో కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాన్ని పట్టించుకోకుండా, నేరుగా ఆ పథకాలను అమలు చేస్తుందని అన్నారు. నాంపల్లిలోని బిజెపి పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ సంజయ్ - రాష్ట్ర ప్రభుత్వం ఇటువంటి పరిస్థితిని కలిగించకుండా ఉండాలని సూచించారు. కేంద్ర

పథకాల అమలులో ఎట్టి పరిస్థితులలోనూ, పేద ప్రజల సంక్షేమంలో రాజీ పడేది లేదని హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం పద్మ అవార్డులకు అర్హులైనవారిని మాత్రమే సూచించాలని ఆదేశించారు.

- ఎస్ ఎస్ డి

**I & B – WAVES**

కేంద్ర సమాచార, ప్రసారాల శాఖ మంత్రి అశ్వనీ వైష్ణవ్, కేంద్ర సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ఈరోజు న్యూఢిల్లీలో వేవ్స్ బజార్, వాహ్ ఉస్తాద్ పోటీలు, ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి అశ్వనీ వైష్ణవ్ మాట్లాడుతూ భారతదేశ సంస్కృతి, వారసత్వం, రచనలు తదితర అంశాలకు ప్రపంచ వేదికలపై ప్రాధాన్యం పెరుగుతోందని అన్నారు. త్వరలోనే సృజనాత్మక ఆర్థిక వ్యవస్థకు భారత్ కేంద్రంగా మారుతుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ మాట్లాడుతూ ఈ రోజు ప్రారంభించిన కార్యక్రమాలు భారత్ శక్తిని ప్రపంచానికి తెలియజేస్తాయని అభిప్రాయపడ్డారు. సమాచార ప్రసార శాఖ కార్యదర్శి సంజయ్ జాజు మాట్లాడుతూ, పాత్రికేయ సంబంధిత అంశాలను కొనుగోలు చేసే, విక్రయించే వారిని ఒక్కచోట చేర్చే వేదికగా వేవ్స్ నిలుస్తుందని తెలిపారు.

**NSD**

## GOYAL MUSCAT VISIT

ఒమన్‌లోని మస్కట్ పర్యటిస్తున్న కేంద్ర వాణిజ్య, పరిశ్రమలశాఖ మంత్రి పీయూష్ గోయల్ ఈరోజు - మొదటి రోజున - ఒమన్ వాణిజ్య, పరిశ్రమ, పెట్టుబడి ప్రోత్సాహకమంత్రి కైస్ బిన్ మహ్మద్ అల్ యూసఫ్‌తో సమావేశమయ్యారు. సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందంపై చర్చలు, వాణిజ్యం, పెట్టుబడి సంబంధాలను, ద్వైపాక్షిక భాగస్వామ్యాన్ని మరింత పటిష్ట పరుచుకోవడానికి మార్గాలను అన్వేషించడంపై తమ మధ్య చర్చలు జరిగాయని సామాజిక మాధ్యమంలో గోయల్ తెలియజేశారు. మస్కట్‌లో రెండు రోజుల పర్యటనలో ఉన్న గోయల్ రేపు 11వ సంయుక్త సంఘం సమావేశానికి హాజరవుతారు.

**CM**

కేంద్రంలో బిజెపి - రాజ్యాంగాన్ని మార్చడానికి రహస్య ఎజెండాను చేపడితే ఆ చర్యను ఖచ్చితంగా అడ్డుకుంటామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'జై బాపు', 'జై భీమ్', 'జై సంవిధాన్' ర్యాలీలో పాల్గొనడానికి కాంగ్రెస్ సీనియర్ నేత రేవంత్ రెడ్డి - రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జన్మస్థలమైన మధ్యప్రదేశ్, మహు పట్టణానికి చేరుకున్నారు. బిజెపి ప్రయత్నాన్ని అడ్డుకోవడానికి తమ పార్టీ నేతలందరూ మహు కు చేరుకున్నారని విలేకర్లకు తెలియచేశారు. బిజెపి చేస్తున్న ఈ ప్రయత్నం దేశానికి సరైనది కాదని రేవంత్ రెడ్డి ఆరోపించారు.

**DESK**

## MAHAKUMBH - SHAH

ప్రయాగ్‌రాజ్‌లోని మహా కుంభ్‌లో త్రివేణి సంగమంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈరోజు పవిత్ర స్నానం ఆచరించారు. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగిఆదిత్యనాథ్, యోగ్ గురు - స్వామి రామ్‌దేవ్, వివిధ మఠాలు, దేవాలయాలు, అఖారాలకు చెందిన పలువురు సాధువులు హోం మంత్రితో కలిసి స్నానమాచరించారు. అమిత్ షా ప్రత్యేక పూజలు చేసి, సంగ్ ఆరతిలో పాల్గొన్నారు. అమిత్ షా - ఆచార్య మహా మండలేశ్వర్ అవధేశానంద్, మహంత్ హరి గిరి , మహంత్ ప్రేమ్ గిరిలతో మహాకుంభ ఏర్పాట్లపై ప్రత్యేక చర్చ జరిపారు. మైనారిటీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు కూడా ఈ మధ్యాహ్నం సంగమంలో పవిత్ర స్నానం చేశారు. రిజిజు, ప్రయాగ్‌రాజ్ సందర్శన సమయంలో, ప్రధానమంత్రి జన్ వికాస్ కార్యక్రమ్ పై సమీక్షా సమావేశం నిర్వహిస్తారు.

**NATIONAL GAMES**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ 38వ జాతీయ క్రీడలను రేపు ఉత్తరాఖండ్లో ప్రారంభిస్తారు. రాష్ట్ర రాజధాని డెహ్రాడూన్‌లో ఉన్న మహారాణా ప్రతాప్ స్టేడియంలో ఈ కార్యక్రమం జరుగుతుంది.

క్రీడల ప్రారంభోత్సవంలో పాల్గొనేందుకు గాను కేంద్ర మంత్రులు, భారతీయ ఒలింపిక్ సంఘం ప్రతినిధులు, క్రీడాకారులు డెహ్రాడూన్ చేరుకుంటున్నారు. డెహ్రాడూన్ చేరుకున్న ఒలింపింక్ సంఘం అధ్యక్షురాలు పీటీ ఉషకు ఉత్తరాఖండ్ రాష్ట్ర క్రీడా మంత్రి రేఖా ఆర్య విమానాశ్రయంలో స్వాగతం పలికారు. ఈ జాతీయక్రీడలు వచ్చే నెల 14 వరకు కొనసాగుతాయి. రాష్ట్రంలోని 8 జిల్లాల్లో ఉన్న 11 నగరాల్లో ఈ జాతీయ క్రీడలు నిర్వహించాలని ప్రతిపాదించారు. 35 క్రీడల్లో 47 విభాగాల్లో క్రీడాకారులు పోటీ పడనున్నారు.

**NSD**

## BUMRAH-AWARD

భారత ఫాస్ట్ బౌలర్ - జస్ప్రిత్ బుమ్రా, 2024లో తన అసాధారణ ప్రదర్శనకు గాను - ICC పురుషుల “టెస్ట్ క్రికెటర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు విజేత” గా ఎంపికయ్యాడు. 2024లో బుమ్రా 13 మ్యాచ్‌లలో 357 ఓవర్లు బౌలింగ్ చేస్తూ, 14.92 సగటుతో 71 వికెట్లు పడగొట్టాడు.. అంతర్జాతీయ వన్డే ప్రపంచ కప్, కీలకమైన టెస్ట్ సిరీస్‌లో అద్భుతమైన ప్రతిభ కనపరచి, భారత్ జట్టు విజయంలో బుమ్రా కీలక పాత్ర పోషించాడు.

**NSD**

## GOYAL MUSCAT VISIT

Union Commerce and Industry Minister Piyush Goyal today had a meeting with Oman’s Minister of Commerce, Industry and Investment Promotion, Qais bin Mohammed Al Yousef on the first day of his visit to Muscat in Oman. In a social media post, Mr Goyal informed that their talks focused on advancing negotiations on the Comprehensive Economic Partnership Agreement, strengthening trade and investment ties, and exploring avenues to further deepen the bilateral partnership. Mr Goyal who is on a two day visit to Muscat, will attend the 11th Joint Commission Meeting tomorrow. **<<<>>>**

## PRE-BUDGET EXPECTATION- AGRI EXPERT

Union Finance Minister Nirmala Sitharaman is set to present the Union Budget for the fiscal year 2025-26 on 1st of next month. The upcoming budget is anticipated the government's economic priorities, and fiscal strategies to deal with the pressing domestic and global challenges. Experts and people are expecting that this time the government will focus on growth, job creation and fiscal prudence by emphasising on building robust infrastructure in the country. In a special series ahead of the presentation of the Union Budget, Akashvani News is bringing the expectations of experts and people from the Union Budget. Talking to Akashvani News, Former Principal Scientist of Indian Agriculture Research Institute (IARI), Dr. JPS Dabas shared his expectations. He said that the government should support farmers in a holistic way so that they can produce good crops. Dr. Dabas pointed out that crop seeds, fertilizer and other facilities should be provided to farmers in better quality. He added that GST tax should be reduced on all agricultural equipment.

## MAHAKUMBH - SHAH

Union Home Minister Amit Shah today took a holy dip in the sacred waters of the Triveni Sangam, the confluence of the rivers Ganga, Yamuna, and Saraswati in Maha Kumbh, Prayagraj. Uttar Pradesh Chief Minister Yogi Adityanath, Yog Guru Swami Ramdev and several saints from various maths, temples, and Akharas accompanied the Home Minister in the holy dip. Mr Shah also performed a special puja and participated in the Sangam Aarti. During his visit, Mr Shah also held a special discussion on Mahakumbh arrangements with Acharya Mahamandaleshwar Avdheshanand, Mahant Hari Giri, and Mahant Prem Giri. Minority Affairs Minister Kiren Rijiju also took a holy dip in the Sangam this afternoon. Mr Rijiju, during Prayagraj visit, will hold a review meeting of Pradhan Mantri Jan Vikas Karyakram.

## BUMRAH-AWARD

India's fast-bowling spearhead, Jasprit Bumrah, has been named the winner of the ICC Men's Test Cricketer of the Year award for his exceptional performances in 2024. Bumrah took an astonishing 71 wickets while bowling 357 overs in 13 matches, at an average of 14.92 in 2024. Known for his lethal yorkers and remarkable consistency, Bumrah played a pivotal role in India's success across formats, including standout spells during the ODI World Cup and key Test series.

## PM-ODISHA CONCLAVE

Prime Minister Narendra Modi will inaugurate the 'Utkarsh Odisha: Make in Odisha Conclave' tomorrow at Janata Maidan in Bhubaneswar tomorrow. More than 7,500 delegates, including many from 20 foreign countries, are going to attend the two-day conclave. Odisha is in all readiness to host the biggest business conclave ever. The conclave will prove to be a historic one and will lay a foundation for a strong and vibrant economy and create vast opportunities for farmers and labourers. More than 100 MoUs will be signed during the conclave, which has the potential to create employment for 3.5 lakh people.

**NATIONAL GAMES:** Prime Minister Narendra Modi will inaugurate the 38th National Games at Maharana Pratap Stadium in Dehradun, Uttarakhand tomorrow. Various guests including Union Ministers, Indian Olympic Association and national players have started arriving for the opening ceremony. In this sequence, Indian Olympic Association President PT Usha was welcomed by the State's Sports Minister Rekha Arya on her arrival at Dehradun airport today. These games will be held till 14th next month. The National Games are proposed to be held in 11 cities of 8 districts of the state. A total of 47 events of 35 games are to be organized in Uttarakhand. NSD 9

**I&B - WAVES :** Information and Broadcasting Minister Ashwini Vaishnaw and Culture Minister Gajendra Singh Shekhawat today launched WAVES Bazaar, WAH Ustaad challenge and WAVES Awards in New Delhi today. Addressing the gathering, Vaishnaw said India is gaining a lot of importance in the world forum for its heritage, rich culture and storytelling. He hoped that India will soon become capital of creative economy. Speaking on the occasion, Culture Minister Gajendra Singh Shekhawat said India is a land of storytellers and these initiatives launched today will bring India's soft power to the rest of the world. Information and Broadcasting Secretary Sanjay Jaju said the WAVES Bazaar is a transformative initiative which will bring together buyers and sellers of media related content.

**CM:** Chief Minister Revanth Reddy today accused the ruling BJP at the Centre of pursuing a "hidden agenda" to change the Constitution and asserted that such attempts would be thwarted with full strength. Senior Congress leader Revanth Reddy was in Madhya Pradesh's Mhow town, the birthplace of Dr BR Ambedkar, the architect of India's Constitution, to attend the 'Jai Bapu-Jai Bhim-Jai Samvidhaan' rally organised by party central leadership. He told newsmen that the party leadership gathered at Mhow to protect the Constitution with the same force the BJP attempting to change it. He accused the BJP of mocking Ambedkar, the country's Constitution and the reservation system and said such a stance of the ruling party at the Centre was not right for the country. DESK 10